# ప్రమాదాలు జరిగాకనే పర్మిషన్ ఇస్తారా...!

**ప్రమాదస్థితికి చేరుకున్న పాఠశాలలు. . నూతన భవనానికి నివేధిక పంపించినా, పర్మిషన్ కొరకు ఎదురుచూపులు..**

**రోజురోజుకు కుప్పకుప్పగా ఊడుతున్న పైకప్పు పెచ్చులు.. భయాందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు.**



పాఠశాల గదులలో పైకప్పు పెచ్చులు ఊడుతున్న దృశ్యం

**కృష్ణ,జనవరి 27 ప్రభాతవార్త :** కృష్ణ మండల కేంద్రంలో మరియు గురజాల గ్రామంలో ఎన్నో సంవత్సరాల క్రింద నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు శిథిలావస్థకు చేరి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని అక్కడి స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రోజురోజుకు పాఠశాల పై కప్పు పెచ్చులూడుతూ, విద్యార్థులపై పడుతున్న జిల్లా యంత్రాంగం మాత్రం పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థకు చేరినటువంటి ఈ పాఠశాలలను స్వయంగా జిల్లా ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్ పరిశీలించి కొత్త భవనానికి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించి ఆరు నెలలు కావస్తున్న ఈ శిథిలవస్థలో ఉన్న పాఠశాలలను పూర్తి నేలమట్టం చేసి నూతన భవనాలను నిర్మాణం చేయడానికి ఆదేశపత్రాలు జారీ చేయకపోవడంతో ప్రమాదాలు జరిగాకనే పర్మిషన్ ఇస్తారా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బడి పిల్లలను పాఠశాలకు పంపాలంటేనే భయాందోళన చెందుతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. పాఠశాల గదిలో బోధించాలంటేనే ఉపాధ్యాయులు వణుకుతున్నారు. ఎప్పుడు పైకప్పు మీద పడుతుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. దీంతో పాఠశాల ఆవరణంలోని చెట్ల కింద అక్కడక్కడ బోధిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే నూతన పాఠశాల భవన నిర్మాణానికి ఆదేశాలిచ్చి పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.




మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జనవరి27 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ పి.అమరేందర్‌తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ బాదావత్ సంతోష్ దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజలు తమ తమ దరఖాస్తులతో వివిధ శాఖల్లో పరిష్కారాన్ని కోరుతూ నేటి ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 55 ఫిర్యాదులు...

**ప్రజావాణి దరఖాస్థులను తక్షణమే పరిష్కరించాలి**

**గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**



దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల, జనవరి 27 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 55 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ప్రజావాణిలో అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్ జనవరి 27 ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వార ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 67 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలికలకు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి టౌన్ జనవరి 27 ప్రభాతవార్త :** జిల్లాలోని ఐదు పురపాలికలకు ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ బాధ్యతలు స్వీకరించారు. జనవరి 26 ఆదివారంతో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల చైర్మన్ లు, కౌన్సిలర్ ల పదవీకాలం పూర్తి కావడంతో సోమవారం నుండి మున్సిపాలిటీలలో కూడా ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం అయింది. ఈ క్రమంలోనే వనపర్తి జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా సోమవారం వనపర్తి పురపాలక కార్యాలయంలో అదనపు కలెక్టర్ బాధ్యలు చేపట్టారు.

## కుర్చీలు విరగ్గొట్టి

# అద్దాలు పగులగొట్టి..

- అచ్చంపేటలో అన్నదాత ఆక్రోశం
- మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ భర్తపై దాడి
- మద్దతు ధరపై దళారులు, అధికారుల కుమ్మక్కు..
- వేరుశనగపై క్వింటాకు ఒకేరోజు 3వేలు ధర తగ్గింపుపై



ధర్నా చేస్తున్న రైతులు



రైతుల దాడిలో గాయపడ్డ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ భర్త మల్లేష్

**అచ్చంపేట, జనవరి 27 ప్రభాతవార్త:** వేరుశనగ ధర ఒక్క రోజులోనే రూ.3నుంచి 4వేలకు తగ్గించడంతో అన్నదాతలు ఒక్కసారిగా ఆక్రోశానికి గురయ్యారు. వ్యవసాయ మార్కెట్ అధికారులు దళారులతో కుమ్మక్కై రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా ధరలు తగ్గించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విసుగు చెందిన రైతులు కార్యాలయాన్ని ధ్వంసం చేసి ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే.. గత 3రోజులుగా నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ పంటకు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తామని చెప్పిన మార్కెట్ అధికారులు దళారులతో కుమ్మక్కై ఒక్కసారిగా భారీగా ధరలను తగ్గించారు. ఒకేరోజు రూ.3వేల నుంచి రూ.4వేల వరకు ధర తగ్గించడంతో ఆగ్రహానికి గురైన రైతన్నలు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత భర్త మల్లేష్, సెక్రటరీ నర్సింహులుపై దాడికి దిగారు. దీంతో చైర్మన్ రైతుల నుండి తప్పించుకోవడానికి మార్కెట్ యార్డులో పరుగులు తీస్తూ కార్యాలయానికి చేరుకున్నారు. చైర్మన్ భర్త దళారులతో కుమ్మక్కై తమను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కోపానికి గురైన రైతులు మార్కెట్ కమిటీ కార్యాలయంలోకి వెళ్లి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఈ సంఘటనతో వ్యవసాయ మార్కెట్ యార్డు ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చచెప్పినా ఫలితం లేకపోయింది. రైతులు తమకు మద్దతు ధర కల్పించే వరకు ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు.ధరలు పెంచకపోతే తమకు చావే శరణ్యమని కంటతడి పెట్టారు. ఇంత జరుగుతున్నా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బ్యాంకులకు క్యూ కట్టిన రైతులు

**డబ్బులు పడకపోవడంతో నిరసతో వెనుదిరిగిన రైతన్నలు**




రైతులు బ్యాంకులో తమ ఖాతాలను చెక్ చేసుకుంటున్న దృశ్యం

**ధన్వాడ, జనవరి 27 ప్రభాతవార్త:** రైతు భరోసా పథకం కింద రైతులకు ఎకరకు రూ.6000 బ్యాంకు ఖాతాలో జనవరి 26 రాత్రి నుంచి జామ అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో రైతులు బ్యాంకులకు క్యూ కట్టారు. ధన్వాడలోని యూనియన్ బ్యాంకు, తెలంగాణ గ్రామీణ బ్యాంకులకు రైతులు ఉదయమే చేరుకోని తమ ఖాతాలను చెక్ చేసుకున్నారు. అయితే ఖాతాల్లో డబ్బులు పడకపోవడంతో రైతులు నిరసనతో వెనుదిరిగారు. రైతు భరోసా పథకం ప్రారంభించిన సీఎం తెల్లవారే సరికి డబ్బులు పడుతాయని ఆశించిన రైతులు డబ్బులు పడకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. కొంత మంది రైతులు గిదేంది అంటూ ప్రశ్నించారు. డబ్బులు పడతాయని చెబితేనే బ్యాంకుకు వచ్చాం అంటు చెప్పుకొచ్చారు. ధన్వాడ మండలం కంసాన్‌పల్లి గ్రామంలో అధికారులు రైతు భరోసా పథకం ప్రారంభించి అర్హత పత్రాలు అందించారు. కంసాన్ పల్లిలో మొత్తం 205 మంది రైతులు రైతు భరోసాకు అర్హత ఉన్నారు. ధన్వాడలో 2369 మంది రైతులు రైతు భరోసాకు అర్హత ఉన్నారు. కాని సాయంత్రం 4 గంటల వరకు ఏ ఒక్క రైతుకు బ్యాంకు ఖాతాలో డబ్బులు పడ్డట్టు మెసెజ్ రాలేదు. దీంతో ప్రభుత్వం గిట్ల చేస్తే ఎట్లా అంటూ పలువురు ప్రశ్నించారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి




మాట్లాడుతున్న ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలమ్ తో కలిసి జిల్లా అధికారులు మరియు పోలీసులుతో ఆఫ్ ఇయర్లీ సమన్వయ సమావేశం నిర్వహించి జిల్లా అభివృద్ధి చెందడానికి అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో అక్రమ వ్యాపారాలు అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ రైస్, అక్రమ మద్యం, గంజాయి డ్రగ్స్, గుట్కాలు, అక్రమ మానవ రవాణా జరుగకుండా మొదలగు వాటిపై వారానికి, నెలకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి దానికి అనుగుణంగా అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. ముందుగా ఎస్పి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత రెండు సంవత్సరాలలో జరిగిన నేరాలు, ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులు వాటికి సంబంధించి వివరాలను వివరించారు. అలాగే పోలీసు, ఎక్సైజ్ పోలీస్ అధికారులతో జిల్లా పరిధిలో సంయుక్త దాడులు నిర్వహించాలని సూచించారు. రెవెన్యూ, సివిల్ సప్లై, మైనింగ్ అధికారులకు సూచనలు ఇస్తామని అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్ తెలిపారు. ఫారెస్ట్ అధికారులు అక్రమ కల్ప రవాణాను నివారించాలని, జంతువులపై దాడులను అరికట్టాలని అందుకు సంబంధించి లోకల్ పోలీసుల సహకారంతో చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ ప్రసాద్ రెడ్డి, ఎక్సైజ్ సూపర్డెంట్, డిటిఓ మేఘ గాంధీ, టీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సురేష్, ఆకుల బాలప్ప, మెనూశ్రీ, సిఐలు శివ శంకర్ ,రామ్‌లాల్, చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, దస్రు నాయక్, ఎస్సైలు, డీసీపీవో అధికారులు ఎక్సైజ్ ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్ర

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 27 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిశీలించి సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో వివిధ శాఖల అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యలపై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగు సూచనలు ఇవ్వాలని చెప్పారు. సోమవారం వివిధ శాఖలకు సంబంధించి ప్రజల నుండి 65 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు.ప్రజావాణి కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మూర్ఛ వ్యాధితో విద్యార్థి మృతి...

**ఆసుపత్రికి తరలిస్తుండగా చికిత్స పొందుతూ మృతి....**

**హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం కారణంగానే మృతి అంటూ బంధువుల ఆరోపణ....**

**న్యాయం చేయాలంటూ విద్యార్థి సంఘాలతో కలిసి మృతదేహంతో ఆందోళన....**

**ఆర్డీఓ హామీతో ఆందోళన విరమించిన బాధిత కుటుంబ సభ్యులు**



మూర్ఛ వ్యాధితో మృతి చెందిన విద్యార్థి

**వనపర్తి ప్రతినిధి జనవరి 27 ప్రభాతవార్త :** జిల్లాలోని ఓ ప్రభుత్వ ఎస్సీ హాస్టల్లో మూర్ఛ వ్యాధితో ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన గోపాల్‌పేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు గోపాలపేట మండలంలోని ఏదుట్ల గ్రామానికి చెందిన ఉడుముల వెంకటేష్ ,అరుణ దంపతుల కుమారుడు భరత్ (15) అనే విద్యార్థి మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో ఉంటూ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. సోమవారం రోజు మాదిరిగానే కాలకృత్యాలు ముగించుకొని స్థానిక విద్యార్థులతో కలిసి చదువుకుంటుండగా ఒక్కసారిగా మూర్ఛ వ్యాధితో అక్కడికక్కడే పడిపోయాడు. ఇది గమనించిన స్థానిక విద్యార్థులు, అక్కడే ఉన్న హాస్టల్ వార్డెన్ గమనించి వెంటనే ఆ విద్యార్థిని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడున్న వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంసిహెచ్ కు తరలించగా అప్పటికే మృతి చెందాడు. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం కారణంగానే తమ కొడుకు చనిపోయాడు అంటూ విద్యార్థిని తల్లితోపాటు వారి కుటుంబ సభ్యులు మృతదేహంతో గోపాల్‌పేట రోడ్డుపై బైఠాయించారు. వీరితోపాటు విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థిని కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు ఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యార్థిని కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అయితే విద్యార్థిని తండ్రి కూడా గత కొన్ని నెలల క్రితమే మృతి చెందాడని, ఇప్పుడు ఈ విద్యార్థి చనిపోవడంతో వారి కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి.



మృతదేహంతో రోడ్డు పై ధర్నా చేస్తున్న కుటుంబ సభ్యులు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి జనవరి 27 ప్రభాతవార్త :** ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ 41 చెక్కులను 11,27,000/- రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొందలేని నిరుపేదలను ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషితో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారులకు సహకారం అందజేయడం జరుగుతుందని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు కమర్ మియా, వనపర్తి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాముల యాదవ్, వనపర్తి పట్టణ మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బి.కృష్ణ, పెబ్బేర్ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు గౌని బుచ్చారెడ్డి, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు జయమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు లాయర్ బాబా, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్, గోపాల్ పేట్ అధ్యక్షుడు గణేష్ గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు రాములు యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, చీర్ల జనార్ధన్, కోళ్ల వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి, నాగార్జున, అబ్దుల్లా, వెంకటేష్, రాము, జానంపేట నాగరాజు, మన్యం, ఆసిఫ్ మియా, పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధి దారులకు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

# ఉపాధ్యాయులు సాంకేతికతను జోడిస్తూ విద్యార్థులకు బోధన చేయాలి

**- ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు**

**- జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ రమేష్‌కుమార్



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ రమేష్‌కుమార్

**కల్వకుర్తి, జనవరి 27 ప్రభాతవార్త:**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా తరగతి గదుల్లో ఉపాధ్యాయుల విద్యా బోధన కొనసాగించాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్‌కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కల్వకుర్తి మండలంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్‌కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులనుదేశించి డీఈఓ రమేష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలకు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యాపై ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అదే తరహాలో ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి పని చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపైన ఉంటుందన్నారు. ప్రాథమిక స్థాయి నుండి అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులు రాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలు వచ్చేలా చూడాలని, ప్రతి ఉపాధ్యాయుడు బోధనలో మెళకువలు పాటించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన (అపార్‌ఐడి) ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ ఐడి ఆన్లైన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఉపాధ్యాయులను డిఈఓ ఆదేశించారు. నిరంతర సమగ్ర మూల్యాంకనం తదితర అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి విద్యార్థి సమగ్ర వివరాలను ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఇఓ హెచ్చరించారు. ప్రతి నెలలో 3వ శనివారం నిర్వహించే ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశాలను విధిగా నిర్వర్తించి విద్యార్థుల సామర్థ్యాలు హాజరు తదితర అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని డీఈఓ పరిశీలించారు. నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను డీఈఓ పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను డిఈఓ ఆదేశించారు. డీఈఓ వెంట కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు, ప్రసన్న ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఆత్మకూరులో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**ఆత్మకూరు జనవరి 27 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని బీరప్ప స్వామి దేవాలయంలో సోమవారం రోజు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాదాసి కురువ సోదరుల ఆరాధ్య దైవమైన బీరప్ప స్వామికి సోమవారం రోజు బండారు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరప్ప స్వామి దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకుంటేనే సమావేశానికి దోహదపడిన వారు అవుతారని ఆయన సూచించారు. సమాజంలో ఆయా కులాల కు చెందిన దేవాలయాలలో ధూప దీప నైవేద్యాలు అనునిత్యం కొనసాగించేందుకు తమ వంతు పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగాధర్‌గౌడ్ తులసిరాజు యాదవ్ , పరమేష్ ,రహమతుల్లా, శ్రీనివాసులు ,వెంకటన్న ,తిరుపతయ్య ,ఈదన్న తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు సన్మానం

**అమరచింత జనవరి 27 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, వీరితోపాటు కౌన్సిలర్లు లక్ష్మీ, రాజ్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు శానవాజ్ ఖాన్, షాహిన్ రఫీ అలాగే ఆత్మకూర్ మార్కెట్ మాజీ చైర్మన్ ఎస్ ఏ రాజులను సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి హెచ్ బి,రాజేందర్ సింగ్ స్వగృహంలో పదవి కాలం సందర్భంగ నాయకులు ప్రజా ప్రతినిధులకు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే, చిట్టెం రామ్మోహన్ రెడ్డి సహకారంతో అమరచింత మున్సిపాలిటీ నీ అభివృద్ధి చేశామని పట్టణంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేశామని వారన్నారు. గత ఐదేళ్లుగా ప్రజల కోసం సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రజా ప్రతినిధులు అన్నారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్రహం, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జింక రవి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు డిసి పురుషోత్తం, తోకలి రమేష్, తెలుగు రమేష్, విజయ్, హర్ష వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



పదవీకాలం ముగించిన ప్రజాప్రతినిధులకు సన్మానం

## స్మృతివనంలో సౌకర్యాలు కల్పించాలి

**కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన మోహన్ రావు**

**గద్వాల, జనవరి 27 ప్రభాతవార్త :** గద్వాల పట్టణము, రాజీవమార్గ్ నందు గల స్మృతివనంలో సౌకర్యాలు కల్పించాలని సీనియర్ సిటిజన్ ఫోరం కన్వినర్ మోహన్ రావు, సభ్యులు అచ్చన్న గౌడ్ లు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. సౌకర్యాలు కల్పించాలని అనేక సందర్బాలలో మీ దృష్టికి తీసుకో రావడం జరిగిందని అందులో పేర్కొన్నారు. తమరు కూడా స్మృతివనంను సందర్శించినప్పుడు మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులకు కూడా ఆదేశాలు జారిచేసారు. అయినా కూడా నేటివరకు సఫలీకృతం కానందుకు, మరొక్కసారి మా విన్నపము మీ దృష్టికి తీసుకోరావడం జరిగింది. మహిళలు, పిల్లలు స్మృతివనంను సందర్శించినప్పుడు వారికి త్రాగునీటి వసతి టాయిలెట్, బాత్రూములు, పిల్లల యొక్క ఆట పరికరాలతో పాటు యోగకేంద్రంకై మున్సిపల్ అధికారులకు నిధులు మంజూరి చేస్తూ, సెంట్రల్ లైటింగ్ సౌకర్యాలును యుద్ధ ప్రాతిపదిక మీద చేయించగలరని ఆశిస్తున్నాము. అదేవిధంగా వన సంరక్షణ కొరకు గ్రీన్ బెల్టై హార్టికల్చర్,అటవి శాఖాధికార్లకు ఆదేశాలు జారి చేయగలరని కోరుతున్నాము. గద్వాల పట్టణములో నడిబొడ్డున వున్న ముఖ్యమైన ప్రదేశం అందరికి అందుబాటులో వున్న స్థలంను అభివృద్ధి పర్చవలసిన బాధ్యత అందరిపై వున్నదని, మీ యొక్క ఆదేశాలను మేము ఎప్పుడు శిరసావహిస్తామని తమరితో మనవి చేయుచున్నామని వినతిపత్రం లలో పేర్కొన్నారు.



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలి

**ఆత్మకూరు జనవరి 27 ప్రభాతవార్త :** సామాన్య ప్రజానీకానికి న్యాయాన్ని అందజేస్తూ విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆత్మకూర్‌చే శివకుమారును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవలకు గాను పురస్కారం అందుకున్న విషయాన్ని పురస్కరించుకొని సోమవారం రోజు ఆత్మకూరు పట్టణంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ని ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి పోలీసు యంత్రాంగం విశిష్టత సేవలు అందిస్తున్న నేపథ్యంలో ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని కొనసాగిస్తూ సామాన్య ప్రజలకు న్యాయం అందించగలిగినప్పుడే జీవితంలో సార్థకత చేకూరినట్లుగా భావించవలసి ఉంటుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్సై నరేంద్ర తో పాటుగా మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ,ఆత్మకూరు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,నర్వ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ ,తదితరులతో పాటుగా పోలీసు సిబ్బంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



సిఐ శివకుమారును సన్మానిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే

## వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి

**ఉప్పునుంతల,జనవరి27 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు తూర్పు గ్రామాల నాయకులు, ప్రతిపాదన కన్వీనర్ రెడ్డి రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తే 14 గ్రామ పంచాయతీలకు మేలు జరుగుతుందని, ఉప్పునుంతలకు రావడానికి దూరంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నామని తమ ప్రాంత వాసులకు న్యాయం జరగాలంటే వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఉంటాయని వారు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వారు ఆమె ఇచ్చినట్టు ప్రతిపాదన కన్వీనర్ రెడ్డి రెడ్డి రంగారెడ్డి తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో కన్వీనర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెడ సాని విజేందర్‌రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి, గువ్వలోని పల్లి జనార్దన్ రెడ్డి, దాసు, అయ్యవారిపల్లి నరేందర్ రెడ్డి, పెనిమిళ్ళ మాజీ ఎంపిటిసి వీరయ్య, వెల్టూరు వెంకట్, చంద్రశేఖర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.





అచ్చంపేట ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న వెల్టూర్ మండల ప్రతిపాదన కమిటీ సభ్యులు

## పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు

**కల్వకుర్తి, జనవరి 27 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి ట్రస్టు భవన్‌లో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు సేవ్ ఎన్విరాన్మెంట్ అండ్ పబ్లిక్ పాఠశాలలు, యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గౌరవ అతిథులుగా స్థానిక కోర్టు సివిల్ కోర్టు న్యాయమూర్తులు ఎ.శ్రీదేవి, జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జె.కావ్య, జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రమేష్‌కూమార్, మండల విద్యాశాఖాధికారి శంకర్, ప్రధాన ఉపన్యాసకులు వందేమాతరం రవీందర్‌లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పదవతరగతి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనేందుకు ఆయా పాఠశలల ప్రధానోపాధ్యాయులు సహకారం అందించాలని కోరారు.

# అభివృద్ధికి అవాంతరం తొలగిపోయింది



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్

**కొత్తకోట జనవరి 27 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీ అభివృద్ధి మీ పదవి కాలం పూర్తి కావడంతోనే అభివృద్ధికి అవాంతరంగా మీరు మీ పాలనే తొలగిపోయినందుకు మున్సిపాలిటీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. సోమవారం కొత్తకోట పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో ఉచిత బస్సు, 200 యూనిట్ల విద్యుత్, ఇంటిగ్రెటెడ్ పాఠశాలలు, రైతులకు 2 లక్షలు రుణమాఫీ, పండించిన పంటకు రైతుకు 500 బోనస్ డబ్బులు, దేవరకద్ర నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల మంజూరు ఇవన్నీ ఎవరు చేశారో గుర్తు చేసుకోండి అని అన్నారు. ఆదాయం వచ్చే మున్సిపాలిటీలో మీ దురుద్దేశంతో మున్సిపల్ భవనాన్ని కూల్చేసి మున్సిపాలిటీని తీసుకోపోయి అద్దెకు భవనంలోకి తీసుకెళ్ళింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఇంటిగ్రెటెడ్ మార్కెట్ కొరకు ఆర్, బి స్థలంలో పిల్లర్లు నిర్మించి బిల్లులు స్వాహా మింగేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వంది మీ నాయకులది కాదా అని అన్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలో గతంలో 50 పడకల హాస్పిటల్ కోసం శిలపలకం వేసి ముఖం చాటేసింది మీరు కాదా అని ఎద్దేవా చేశారు. 50 పీట్ల రోడ్ వైడింగ్ ను 40 కి తెచ్చి అది కూడా మీకు అనుకూలమైన స్థలాలను వదిలి దోపిడీ చేసింది బిఆర్ఎస్ నాయకులు కారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అదనపు గదులు నిర్మించలే, బీజేపీ పార్టీ మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విర్రవిగుతున్నారని మండిపడ్డారు. కొత్తకోట మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తామని హెచ్చరించారు. మైనార్టీలకు మైనార్టీ కళాశాల తెస్తానని చెప్పిన మాజీ ఎమ్మెల్యే ఏమైందని అన్నారు. షాదికన పేరుతో సున్నం వేసేందుకు దోపిడీ చేసి ప్రజా ధనాన్ని దోచుకతిన్నది మీరు బిఆర్ఎస్ నాయకులు అని మండిపడ్డారు. అక్రమ కళాహికతో ఉన్న బిఆర్ఎస్ పాలకవర్గం ముగిసిందని కొత్తకోటకు పట్టిన శని పోయిందని ఇప్పుడు కొత్తకోటను అభివృద్ధి పథంలో మా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పరుగులు పెట్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గొల్లబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిమపల్లి యాదవ్, జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి, బోయోజ్, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, మండల కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, డబ్బ సలీం, మిషేక్, సుభాష్, శేఖర్ రెడ్డి,ముస్తఫా, కరాటే శ్రీను, శ్రీకాంత్, మతిన్, కైసర్, సంద వెంకటేష్, అప్పరాల మాసన్న, శివరాములు, వెంకటేశ్వర్ రెడ్డి, జేసిబి రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం



వాల్ పోస్టర్ ను విడుదల చేస్తున్న ఎస్పి

**వనపర్తి క్రైమ్ జనవరి 27 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు. ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జె.ఎస్.రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్‌ను సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మద్యం సేవించి,అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ అన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులు, జాతీయ రహదారి నందు గల హోటల్లు, వివిధ దుకాణ సముదాయాల యందు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నందు ఈ పోస్టర్ల ద్వారా విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి ట్రాఫిక్ ఎస్సై.సురేందర్, నిర్వాహకులు జె.సతీష్ రాజు, మహిమరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్



పరీక్షల నిర్వహణ పై అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**వనపర్తి టౌన్ జనవరి 27 ప్రభాతవార్త :** ఫిబ్రవరి, 3 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు, పర్యావరణ విద్య, నైతిక మానవ విలువల పరీక్షల నిర్వహణ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో జనరల్, ఒకేషనల్ కలిపి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 3404 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 3187 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుండి 22వ తేది వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. జనవరి 29వ తేదీన నైతిక విలువలు, మానవ విలువలు బ్యాక్ లాగ్ విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, జనవరి 30వ తేదీన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పర్యావరణ విద్య పై పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, సకాలంలో ఆర్టీసీ బస్సులు పరీక్షల సమయానికి నడపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ నూతన విగ్రహాల ప్రతిష్ట కరపత్రాలు విడుదల



కర పత్రాలను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

**కొత్తకోట జనవరి 27 ప్రభాతవార్త :** కొత్తకోట మండల కేంద్రంలో గల శ్రీకృష్ణ దేవాలయం నూతన నిర్మాణంలో భాగంగా విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి, జెడ్పి వైస్ మాజీ చైర్మన్ వామన్, జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార యూనియన్ అధ్యక్షుడు పెండెం కురుమూర్తి యాదవ్ గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జెడ్పిటిసిలు విశ్వేశ్వర్, పిజె బాబు, సిడిసి చైర్మన్ గొల్ల బాబు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపయ్య కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ చర్లపల్లి శేఖర్ రెడ్డి, కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్ బాదం వెంకటేశ్వర్లు, పెద్ద ఎత్తున నాయకులు పాల్గొని కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డితో కలిసి నాయకులు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా హిందూ బంధువులందరూ ఫిబ్రవరి 13,14,15 తేదీల్లో శ్రీకృష్ణ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. శ్రీకృష్ణ భగవానుడు అందరికీ ఆదర్శప్రాయుడని హిందువులంతా భగవంతుని భక్త శ్రద్ధతో పూజలో పాల్గొనాలని వారు కోరారు. మండలంలో అన్ని పార్టీల నాయకులను శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలి...

**గద్వాల జనవరి 27 ప్రభాతవార్త :** పిఆర్‌టియు రాష్ట్ర, జిల్లా శాఖల ఆదేశానుసారం కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ పెన్షన్స్ స్కీం బదులుగా తీసుకొచ్చిన ఏకీకృత పెన్షన్స్ స్కీంను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులందరికీ సామాజిక, ఆర్థిక భద్రత కల్పించే ఓల్డ్ పెన్షన్ స్కీంను వర్తింపచేయాలని సోమవారం ఎమ్మార్వో కీ గద్వాల మండల శాఖ పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా పిఆర్‌టియు టిఎస్ మాజీ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి , గద్వాల మండల శాఖ అధ్యక్షులు ఈదన్న , ప్రధాన కార్యదర్శి బి.కృష్ణ పాల్గొనడం జరిగింది.



తహాశీల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## అమిస్తాపూర్ రజక సంఘం నూతన సంఘం ఏర్పాటు

**భూత్పూర్,జనవరి 27,ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని అమిస్తాపూర్ రజక సంఘం నూతన కార్యవర్గం సోమవారం ఏర్పాటైంది.నూతన రజక సంఘం గౌరవాధ్యక్షులుగా సూరన్నగారి క్రిష్ణయ్య,శివన్నగారి చిన్న బాలకిష్టయ్య,ఎర్రగుంట పెద్ద తిరుపతయ్య,అధ్యక్షులుగా రాంపూర్ నర్సింహా, ఉపాధ్యక్షులుగా ఎర్రగుంట రాజు,పాలనర్సింహా,సహదేవ్ చిన్న బుడ్డ,ప్రధాన కార్యదర్శిగా శివన్నగారి భాస్కర్,కార్యదర్శిగా ఎర్రగుంట ప్రభాకర్,కోశాధికారిగా గజ్జిరాములు,ప్రచార కార్యదర్శులుగా శివన్నగారి బాలయ్య,ఎర్రగుంట బాలప్ప,సలహాదారుగా ఆర్మీ రాంచం ద్రయ్యలు ఎన్నికయ్యారు.ఈ కమిటీ రెండేళ్ల పాటు కొనసాగుతందని నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు రాంపూర్ నర్సింహా తెలిపారు.

## మణెమ్మ మృతికి మాజీ మున్సిపల్ చైర్మన్ సంతాపం



మణెమ్మ మృతదేహం వద్ద శ్రద్దాంజలి ఘటిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

**భూత్పూర్,జనవరి 27,ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ తొమ్మిదోవార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పులగుర్ల రాములు మాతృమూర్తి పులగుర్ల మణెమ్మ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందగా,విషయం తెల్సుకున్న భూత్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వ రాజ్‌గౌడ్ మృతురాలు మణెమ్మ ఇంటికి వెళ్లి మణెమ్మ మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.బస్వ రాజ్‌గౌడ్ వెంట బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్,పులగుర్ల మల్లేష్,సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్య గౌడ్,గొడుగు వెంకటరాజు,మాల విఠల్‌దాస్ వెంకటేష్ ఇతర నాయకులున్నారు.

## ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్న భాస్కర్



ప్రశంస పత్రాన్ని అందుకున్న భాస్కర్

**మల్దకల్ జనవరి 27 ప్రభాతవార్త :** మల్దకల్ మండలం విఠలాపురం గ్రామ వ్యవసాయ శాఖలో ఏఈఓగా పని చేసే ఎం భాస్కర్ ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం అందుకున్నారు. జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన భాస్కర్ కి కలెక్టర్ బి ఎం సంతోష్ కుమార్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. భాస్కర్ కు అధికారులు, తోటి ఉద్యోగులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## అలంపూర్ సీఐ రవిబాబుకు సేవా పురస్కారాన్ని అందించిన ఎస్పీ శ్రీనివాస్‌రావు



**గద్వాల జనవరి 27 ప్రభాతవార్త :** 2024 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్కృష్ట, అతి ఉత్కృష్టా సేవ పతకాలలో జిల్లా నుండి ఎంపిక అయిన 9 మంది అధికారులలో 8 మంది అధికారులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు సేవ పతకాలను అందజేశారు. సోమవారం ఆలంపూర్ సీఐ రవి బాబు కి జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో సేవ పతకాన్ని అందజేశారు. అలాగే 2024 సంవత్సరానికి గాను శాంతి నగర్ సీఐ టాటా బాబు కు, ఆలంపూర్ సీఐ జి. రవి బాబు అందించిన ఉత్తమ సేవలకు గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశంస పత్రాలను సోమవారం జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై. మొగిలయ్యా పాల్గొన్నారు.

# రక్తదానంతో అభిమానం చాటుకుందాం

**జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య**



మాట్లాడుతున్న కోడ్గల్ యాదయ్య

**జడ్చర్ల, జనవరి 27, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా ఫిబ్రవరి 3న రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకునేందుకు యువత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సిద్ధంగా ఉన్నాంని జెడ్పీ మాజీ చైర్మన్ కోడ్గల్ యాదయ్య అన్నారు. సోమవారం జడ్చర్లలోని లక్ష్మారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రక్తదానంతో మరొకరికి ప్రా ణాదానం చేయొచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తామంతా స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నట్లు ప్రకటించారు. తమతోపాటు వందలాదిగా యువత లక్ష్మారెడ్డి అభిమానులు ముందుకు వచ్చి రక్తదానం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మురళి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణిల్ చందర్, పార్టీ నాయకులు మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, యువత విభాగం అధ్యక్షుడు వీరేశ్, శ్రీశైలం యాదవ్, ఇంతియాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, పాల్గొన్నారు,

# యుపిఎస్ వద్దు సిపిఎస్ ముద్దు ..

**పిఆర్‌టియు నాయకుల డిమాండ్**

**ఉప్పునుంతల, జనవరి 27 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం సిపిఎస్‌కు బదులుగా యునైటెడ్ పెన్షన్ స్కీం విధానానికి వ్యతిరేకంగా సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల మండల పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షుడు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్‌లో చేరుద్దని ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,ఓపిఎస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన స్థానిక ఉపతహసీల్దార్ కేశవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆందోళన కార్యక్రమంలో ఉపాధ్యాయులు జిల్లా గౌరవ అధ్యక్షులు సభావట్ బిచ్చ నాయక్, రాష్ట్ర బాధ్యులు మేడి పూరి మల్లికార్జున్, శామ్ సుందర్ గౌడ్, ఆజ్మ తుల్లా, ఉప్పునుంతల మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి అమీర్ భాష, జిల్లా బాధ్యులు నీలం శ్రీధర్, రాములునాయక్, శ్రీనివాసు, గోపి, బాలకృష్ణ, రాజ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




వినతి పత్రం అందజేస్తున్న పిఆర్‌టియు నాయకులు

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు

**బిజినేపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని పిఏసిఎస్ మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి అన్నారు. అల్లిపూర్ గ్రామంలోరైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు పంపిణీ పథకాలను అందుకున్న లబ్ధిదారులు సోమవారం ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . పిఏసిఎస్ మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అధైర్య పడవద్దని హామీ ఇచ్చారు. గడిచిన పదేళ్లలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు రాలేదన్నారు. పేదలు ఇల్లునిర్మించుకుంటే రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రజాపాలనలో ముందడుగు వేస్తూ నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించడం ఇందిరమ్మ రాజ్యంలో పేదలు వరంగా భావించాలన్నారు. ఆయన వెంట పిఏసిఎస్ డైరెక్టర్ వెంకటస్వామి లబ్ధిదారులు ఉన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ధ్రువపత్రాలను అందిస్తున్న అధికారులు

# ఎస్వీఎస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మూసాపేట్, జనవరి 27 ప్రభాతవార్త :** మండలంలోని చక్రపూర్ గ్రామంలో సోమవారం ఎస్వీఎస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు గ్రామ యువకులు దయాకర్ గౌడ్ గ్రామ ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం యువకులు 18 మంది యువకులతో రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యజమాన్యం ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గ్రామ యువకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయ ధర్మేందర్, కందూరు శేఖర్, కావలి శ్రీకాంత్, భాస్కర్ నాయక్, సంతోష్ నాయక్, డీజే అశోక్, చింతకుంట నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ ఎ. యాదయ్య గౌడ్, ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ నారాయణ పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన దృశ్యం

# 49 లక్షలు పలికిన బిజినేపల్లి జాతర వేలం పాట

**బిజినేపల్లి,జనవరి 27 ప్రభాతవార్త:** బిజినేపల్లి శ్రీ ఆనందగిరి లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన తై బజార్ వేలంపాట 49 లక్షలు పలికింది. వేలం పాటకు సంబంధించి ప్రభుత్వం 46, 87,900 ధర నిర్ణయించగా గ్రామానికి చెందిన ఇండ్ల శ్రీనివాసులు అత్యధికంగా రూ.49 లక్షల వేలం పాడి తైబజార్ దక్కించుకున్నారు. డిఎల్‌పిఓ వరలక్ష్మి, ప్రత్యేక అధికారి శ్రీరాములు, ఎంపీఓ నరసింహులు ఆధ్వర్యం లో పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయక్ వేలం పాటను కొనసాగించారు. పలువురు గ్రామస్తులు పాల్గొన్న వేలంపాటలో తైబజార్ దక్కించుకున్న ఇండ్ల శ్రీనివాసులుకు అధికారులు గ్రామస్తులు అభినందించి సన్మానించారు. వేలంపాటలో గ్రామస్తులు ఊరుకొండ రఘుబాబు, కటికే జియాజీ, గుంపాల మోహన్, అజీమ్, శ్రీను, శ్రీశైలం, యశ్వంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.



ఇండ్ల శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న అధికారులు గ్రామస్తులు

# మండలంలో ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులు

**ఇటిక్యాల, జనవరి 27 ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని ప్రభుత్వ పథకాల అమలు లబ్ధిదారులు గుర్తింపు విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసిన ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్, ఎంపీఓ ఆంజనేయ రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ జయరామయ్య, అటెండర్ వెంకటేష్ అలాగే వావిలాల గ్రామంలో బిఎల్‌ఓగా పనిచేసిన శంకరమ్మలను ఉత్తమఅవార్డులకు ఎంపిక య్యారు. ఆదివారం పరేడు గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ బి.ఎం.సంతోష్, జిల్లాఎస్పీ శ్రీనివాసరావులకు ఎమ్మెల్యేలు విజయుడు,బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఇతర జిల్లా ఉన్నతాధికారుల చేతులమీదుగా వారు ఉత్తమ అవార్డులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండల పంచాయతీ కార్యదర్శులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.




ఉత్తమ ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దిన్

# హాలో మాదిగ చలో హైదరాబాద్

**లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమ మండల స్థాయి సమావేశం**

**నవాబుపేట,జనవరి 27 ప్రభాతవార్త:** లక్ష డబ్బులు వేయి గొంతులు కార్యక్రమంలో భాగంగా హాలో మాదిగ ఛలో హైదరాబాద్ మండల స్థాయి సమావేశాన్ని మాదిగ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మండల స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నవాబుపేట మండల కేంద్రంలో నిర్వహించుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని మాదిగ కుల సంఘాల నాయకులు 100 మంది ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఇది రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ క్యాస్ట్‌లోని ఒక కులానికి పరిమితమవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ క్యాస్ట్‌లోని అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన అందాలనే సామాజిక న్యాయం కొరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నిరంతర పోరాటం చేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు శాంతయ్య, శంకర్, జిల్లా నాయకులు టైగర్ జంగయ్య ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు టైగర్ జంగయ్య, కొండాపూర్ శాంతయ్య, శంకర్, ఆశన్న, హనుమంతు, పరుశురాం, కాకర్జాల్ మాజీ సర్పంచ్, కుమార్,శీను ఎంపీపీ,సత్యం ఎంపీటీసీ,గుండేడ్ యాదయ్య సిద్దోటం జంగయ్య నవాబుపేట నర్సింలు. ఆనంద్ గురుకుంట, ఎంపీటీసీ శ్రీనివాసులు, పురుషోత్తం, పోమాల్ ఎంపీటీసీ నర్సింలు, రామాంజనేయులు, అమ్మపూర్ యాదయ్య, డప్పు బాలక్రిష్ణన్న, బోవల్ల రాజశేఖర్, అమ్మాపూర్, నర్సింలు, రుద్రారం, అచ్చన్న,రాములు,శేఖర్ జోగు శ్రీనివాసులు,రాజు 32 గ్రామాల మాదిగ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న మాదిగ నాయకులు

# క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

**రాజాపూర్, జనవరి 27 ప్రభాతవార్త :** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేయడం అభినందనీయమని.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి రాజాపూర్ మండలం కుచర్ కాల్ గ్రామంలో నిర్వహించిన కేపీఎల్ వాలీబాల్ టోర్నమెంట్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కుచ్చర్‌కల్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ను నిర్వహించేందుకు కృషిచేసిన కుచ్చర్ కల్ గ్రామానికి చెందిన గంగాపురి అంజమ్మ, పెద్ద భీమయ్య గౌడ్‌ల జ్ఞాపకార్థం వారి కుమారులు మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, సరస్వతి, మాజీ సర్పంచ్ ఆనంద్ గౌడ్, సుధారాణిల సహకారంతో కుచ్చర్ కల్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. అనంతరం ఈ టోర్నమెంట్లో విన్నర్‌గా నిలిచిన ఉడిత్యాల శేఖర్ టీంకు, రన్నర్ గా నిలిచిన బ్యాగరీ శరత్ టీంకు మెమొంటోలను అందజేశారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు శ్రీశైలం యాదవ్, రమేష్ నాయక్, దాచని మహిపాల్ రెడ్డి, పోలేపల్లి యాదయ్య, కృష్ణయ్య గౌడ్, గంగాపురి ఆనంద్ గౌడ్, బంగారు వెంకటేష్, ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బోయ శ్రీశైలం, వస్పుల కృష్ణయ్య, బాంద్ర రాములు, అల్లినర్సింలు, నర్ర వెంకటేష్, చంద్రకాంత్ గౌడ్, అభిజ్ఞాన్ గౌడ్, నాగేశ్వర్, ఎంపైర్లుగా నర్ర విజయ్ కుమార్, అల్లి సురేష్ గ్రామ యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేసిన దృశ్యం

# మహిళలు రాజకీయంగా ఆర్థికంగా బలపడాలి

**మహిళా ఎంపవర్మెంట్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి యూ.రాధా**

**ఇటిక్యాల, జనవరి 27 ప్రభాతవార్త :** మహిళలు రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాలలో బలపడాలని మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయతీకి చెందిన యూ.రాద తెలంగాణ ఎంపవర్మెంట్ మహిళా వారియర్స్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా , ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జ్ అధ్యక్షురాలు యూ. రాధా అన్నారు. ఎంపవర్ ది ఉమెన్స్ వారియర్స్ సొసైటీ సమావేశంలో ఐడి కార్డ్లు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా యూ.రాధా మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షురాలుగా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంఛార్జిగా అవకాశం కల్పించినందుకు తన వంతుగా మహిళల అభ్యున్నతి కోసం అన్నివేళలా ముందుండి సహాయ సహకారాలు అందిస్తానని ప్రతి విషయంలో ముందుండి సమస్యల మీద పోరాడతానని ప్రకటించారు. అలాగే మహిళలు ఆర్థికంగా, సామాజికంగా విద్యపరంగా, వ్యాపార పరంగా, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని దేశ, విదేశాలలో అంతర్జాతీయ స్థాయిలో మహిళలు రాణించి అగ్రదేశాలకు అమెరికా లాంటి దేశ విదేశాలలో మన మహిళల ప్రాతినిధ్యం ఇంకా పెరగాలని అభిప్రాయపడ్డారు. నాపై నమ్మకంతో నాకు అవకాశం ఇచ్చినందుకు ఫౌండర్ నరేష్, సులోచనకు రుణపడి ఉంటానని తెలంగాణ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్స్ వారియర్ సొసైటీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అధ్యక్షురాలు యూ.రాధా మాట్లాడారు.




ఉమ్మడి జిల్లా ఇన్చార్జి గా ఎంపిక పత్రాన్ని అందుకుంటున్న యూ. రాధా

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**బిజినేపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను సేకరిస్తున్నట్లు గురుకులాల పాఠశాల ప్రిన్సిపల్ సుమతి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 1లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 5వ తరగతితో పాటు 6,7,8,9 తరగతిలో మిగిలి ఉన్న సీట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకోవడానికి కులం, ఆదాయం, ఆధార్, ఫోటో జననం ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని సూచించారు. ప్రవేశ పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీన ఉదయం 11 గం.ల నుంచి మధ్యాహ్నం 1 గం.లకు వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ట్రాన్స్‌కో సీఎండిని కలిసిన ఎమ్మెల్యే జీఎంఆర్



వినతిపత్రం సమర్పిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్,జనవరి 27,ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) సోమవారం సెక్రటేరియట్‌లో టీఎంఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్‌ని కలిసి దేవరకద్ర నియోజకవర్గంలో లోఓల్టేజీ తొలగించేందుకు తగిన ట్రాన్స్ ఫార్మర్లు, సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని సీఎండీకి సమర్పించిన వినతిపత్రంలో కోరారు.నియోజకవర్గంలో కొత్తగా 33/11 కెవి సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని,భూత్పూర్,అడ్డాకుల, మూసాపేట మండలాలను జడ్చర్ల సబ్‌డివిజన్ పరిధిలోంచి తొలగించి,ఈ మూడు మండలాలకు కొత్తగా సబ్‌డివిజన్ ఏర్పాటు చేయాలని సీఎండి ముషారఫ్‌ను ఎమ్మెల్యే జీఎంఆర్ కోరారు.

## మండల కేంద్రంలో కందుల కొనుగోలు ప్రారంభించాలి

**ఇటిక్యాల, జనవరి 27 ప్రభాతవార్త :** మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో రైతులు యాసంగిలో పండించిన కందులను కొనుగోలు చేసేందుకు ఇటిక్యాల మండల కేంద్రంలోని గోదాం వద్ద ప్రారంభించాలని మండల రైతులు కోరుతున్నారు. రైతులు నల్లరేగడి భూముల్లో ఎక్కువగా కందులను పండించారని రైతులకు కందులను కేంద్రానికి తీసుకొచ్చేందుకు అనువుగా ఉంటుందని సకాలంలో ఇటిక్యాలలో పందులు కొనుగోలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

## ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

**బిజినేపల్లి, జనవరి 27 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్‌లో చేరొద్దని ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఓపిఎస్ ఇవ్వాలని ఉపాధ్యాయులు తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ వ్యతిరేకిస్తూ సోమవారం భోజన విరామ సమయంలో పిఆర్‌టియుటిఎస్ బిజినపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో బిజినపల్లి మండల తహసిల్దార్ గారికి ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు శివ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ భీమయ్య , జిల్లా వైస్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్ ,మండల ఉపాధ్యక్షులు ఎండి. సజ్జాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐను సన్మానించిన రెవెన్యూ ఉద్యోగులు

**చిన్నచింతకుంట, జనవరి 27 ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనల మేరకు పనిచేస్తూ తన విధుల పట్ల అంకితభావంతో పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను గణ తంత్ర దినోత్సవం నాడు జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఎస్పీ జానకి చేతుల మీ దుగా శశికిరణ్ ఉత్తమ ఆర్ఐగా ప్రశంసా పత్రాన్ని అందుకు న్నారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఉత్త మ ఆర్ఐగా ఎంపికై ప్రశంసా పత్రాన్ని అందుకున్న శశికిరణ్‌ను తహసిల్దార్ ఎల్లన్న, సీనియర్ క్రాంతి కుమార్ గౌడ్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ టైపిస్టులు సంజీవ, ప్రశాంత్, రాంబాబు, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఐను సన్మానిస్తున్న దృశ్యం

## తహసీల్దార్ రాజా గణేష్‌కు ఘన సన్మానం



తహసిల్దారును సన్మానిస్తున్న సంపత్ కుమార్

**కోయిలకొండ, జనవరి 27 ప్రభాతవార్త :** ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి చేతుల మీదుగా జిల్లా అవార్డు అందుకున్న కోయిలకొండ మండల తహసిల్దార్ రాజా గణేష్‌ను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంకిల్ల సంపత్ కుమార్ శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగ రంగంలో ఇలాంటి అవార్డులు ఎన్నో అందు కొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సాయిలు, మైబన్నా, ఖతాల్ హుస్సేన్, మల్లికార్జున్ గౌడ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రావులకు ఆహ్వానం



మాజీ ఎమ్మెల్యే రావులకు ఆహ్వానం అందజేస్తున్న కమిటీ సభ్యులు

**కొత్తకోట జనవరి 27 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణంలోని శ్రీ భవాని శంకర దేవాలయంలో నూతనంగా నిర్మించిన శిఖరములు, నూతనంగా ఏర్పాటు చేసుకున్న ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమము ఫిబ్రవరి 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పొగాకు రాఘవేంద్ర ప్రసాద్, బలిజ లింగేశ్వర్, విశ్వనాథం గంగాధర్,వేముల శ్రీనివాస్‌రెడ్డి, బాలయ్య నాయుడు పాల్గొన్నారు.

## కబ్జాల నుండి చెరువులను కాపాడండి

**సుగుర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**



కలెక్టర్‌కు వినతీపత్రం ఇచ్చిన మత్సకారులు

**పెబ్బేరు జనవరి 27 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం సుగుర్ గ్రామంలో గల చెరువులకు కుంటలకు సారి హద్దులు ఏర్పాటు చేసి కబ్జాకు గురు కాకుండా బౌండరీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం అందచేసిన సుగురు గ్రామ మత్స్యకారులు సంగం. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జూదం వెంకటేష్ ముదిరాజు సంగం అధ్యక్షులు గొడుగు వెంకటయ్య, ఉపాధ్యక్షులు, చుక్క బాలస్వామి, మాజీ అధ్యక్షులు గొడుగు బాలరాజు, చింతలయ్య, రంగన్న, రాముడు, చిన్న బాలయ్య, భిచ్చన్న, సకాలి జయ్యన్న, భాస్కర్, మద్దిలేటి, మధుసూదన్, చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన మక్తల్ ఎమ్మెల్యే



విద్యార్థిని అభినందిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే

**అమరచింత జనవరి 27 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని దేశాయ్ మురళీధర్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ క్రీడల్లో గెలుపొందిన ఐశ్వర్యను మక్తల్ ఎమ్మెల్యే, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో చదువుతోపాటు క్రీడల్లో అంగవైకల్యం అడ్డు కాదని కృతిమ కాలుతో కబడ్డీలో అందరితో సమానంగా పోటీపడి విజయం సాధించిన ఐశ్వర్య గొప్ప విద్యార్థి అని ఆయన అన్నారు. అలాగే పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్, డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి ,దేశాయ్ ప్రకాశ్ రెడ్డి ,సేవ సమితి అధ్యక్షులు కలాం పాషా విద్యార్థిని అభినందించారు.

## అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ




**మహబూబ్‌నగర్, జనవరి 27 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ డైరీ, టేబుల్ క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులతో కలిసి ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, చైర్మన్ వెంకటేష్,వైస్‌చైర్మన్ ఆంజనేయులు జిల్లాఅధ్యక్షులు పి .శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కృష్ణ కిషోర్, ట్రెజరర్ రాజేంద్ర అగర్వాల్, అసోసియేట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, వ్యవసాయ అధికారులు నరేందర్, ప్రదీప్ కుమార్, రాజేష్ ఖన్నా, శివకుమార్, సిద్ధార్థ, మహిళా కార్యదర్శులు ఇష్రాత్ సుల్తానా, బ్యూలా, చంద్రిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు

**విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ చైర్మన్ వాసుదేవరావు**

**జడ్చర్ల, జనవరి 27, ప్రభాతవార్త:** విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్, యువ జాగృతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. జడ్చర్ల మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ఆలూరులో, భూత్పూరు జెడ్పీహెచ్ఎస్‌లోని ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం తర్వాత ఉన్నత విద్యా ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థులకు, పబ్లిక్ పరీక్షలను ఎదుర్కోవడం ఎలా, పరీక్షలు అంటే భయం ఎలా పోగొట్టు కోవాలి, పోటీ ప్రపంచంలో ఉన్నత విద్యా ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎలా ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం యుగంధర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## దేవుళ్లను దూషించిన వ్యక్తులపై చర్య తీసుకోవాలి

**మద్దూర్, జనవరి 27 ప్రభాతవార్త:** మద్దూరు మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవం నాడు హిందూ దేవుళ్లను దూషించిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని పాత బస్టాండ్ చౌరస్తాలో హిందూ సంఘాల నాయకులు ధర్నా నిర్వహించి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి నాయకులు మదన్ మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం అంబేద్కర్ చిత్రపటం లేదని కారణంతో మద్దూరు పట్టణానికి చెందిన పలువురు యువకులు ప్రధానోపాధ్యాయినితో గొడవకు దిగడంతో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారని ఇదే తరుణంలో అక్కడే ఉన్న భారతదేశ తొలి ప్రధాని నెహ్రూ, సరస్వతి దేవి చిత్రపటాలు ఎందుకు పెట్టారని అనే విషయంలో ఉపాధ్యాయులను అసభ్యకర పదజాలంతో దూషించారని అన్నారు. భారతదేశ మొదటి ప్రధాని నెహ్రూను అలాగే లక్ష్మీదేవిని ఆ యువకులు దూషించడం వల్ల హిందూ సంఘాల నాయకులు ధర్నా నిర్వహించి అట్టి వారిపై చర్య తీసుకోవాలని మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘ నాయకులు, బిజెపి నాయకులు, ఏబీవీపీ నాయకులు, శివ స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ భర్తపై దాడి అమానుషం

**మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీను**

**ఉప్పునుంతల, జనవరి 27 ప్రభాతవార్త :** అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత భర్త అంతటి మల్లేష్ పై రైతులు దాడి చేయడం అమానుషమని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతగాళ శ్రీనివాసులు ఖండించారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని మార్కెట్ యార్డ్ కార్యాలయంలో ఉన్న చైర్ పర్సన్ భర్త అంతటి మల్లేష్ పై గుమ్మడి దాడి చేయడం హేయమైన చర్యని, దాడులు చేయడం సరైన పద్ధతి కాదని రైతుకు గిట్టుబాటు ధర కల్పించని యెడల, మార్కెట్లో కూర్చొని సామరస్యంగా ట్రేడర్స్, కార్యదర్శితో చర్చించాలి తప్ప ఇలాంటి దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన ఖండించారు. మార్కెట్ చైర్మన్ భర్తపై దాడి చేయడం కుట్రపూరితమైన దాడి వెనుక ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లి లక్ష్మయ్య, గుద్దటి బాలరాజు, రాజమోళి, అశోక్, రేణయ్య, శ్రీశైలం, తిరుపతయ్యలు ఉన్నారు.

## తల్లోజు ఆచారిపై కాంగ్రెస్ నాయకుల

## అహంకార మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి**

**కల్వకుర్తి, జనవరి 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వై. శేఖర్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు, ఆచారిపై అధికార మదంతో ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని, అహంకార మాటలను ఖండిస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే కాంగ్రెస్ నాయకులు ఆచారిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటమి భయంతోనే బిజెపి ఆచారిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని తెలిపార. కాంగ్రెస్ నాయకులను వారి మాటలను ప్రజలు చీకొడుతున్నారన్నారు. ఆచారిపై కాంగ్రెస్ నాయకుల మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని కల్వకుర్తి నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బండెల రామచంద్రరెడ్డి, దుర్గాప్రసాద్, రాఘవేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, సురేందర్ గౌడ్, గంగాధర్ చారి, కృష్ణ గౌడ్, నరేష్ గౌడ్ బాలస్వామి, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి సిమెంట్ అందజేత

**మెడికల్ షాప్ నిర్వాహకులు పాపిశెట్టి రాము**

**వెల్దండ, జనవరి 27 ప్రభాతవార్త:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి సామాజిక సేవకులు, మెడికల్ షాప్ నిర్వాహకులు పాపిశెట్టి రాము 50 బస్తాల సిమెంట్‌ను సోమవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ ప్రపంచానికి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానాన్ని అందించారని, ఆలయ నిర్మాణాన్ని నాణ్యతగా త్వరగతిగా నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా ఆలయ నిర్వాహకులకు సూచించారు. దేవాలయ కమిటీ నిర్వాహకులు పాపిశెట్టి రామును శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చక్రవర్తి గౌడ్, పసుపుల రాఘవేందర్ గుప్తా, దుగ్గపురం యాదయ్య, కంటం నిరంజన్, కంటం అంజన్ కుమార్, నెంట మధు, వరికుప్పల శివ, దేవాలయ నిర్వాహకులు చెన్నోజు అంజనాచారి, చెన్నోజు సత్యనారాయణ చారి, వెల్దండ కృష్ణమాచారి, చెన్నోజు ప్రసాద్, చెన్నోజు సాయి కిరణ్, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నాల బోనస్ డబ్బులు

## ఇవ్వాలని విండో కార్యాలయం ఎదుట ధర్నా

**ధన్వాడ, జనవరి 27 ప్రభాతవార్త:** వడ్లు అమ్మి నెల రోజులు గడిచిపోయినా ఇప్పటి వరకు బోనస్ డబ్బులు ఇవ్వకపోతే ఎలా అంటు సోమవారం ధన్వాడ సింగిల్ విండో కార్యాలయం ముందు రైతులు ధర్నా నిర్వహించారు. అప్పుడు, ఇప్పుడు అంటు దాట వేయడమే తప్ప బోనస్ ఎప్పుడు ఇస్తారంటూ అక్కడున్న సిబ్బందిని నిలదీశారు. మండలంలోని గోటూర్, మందిపల్లి, కంసాన్పల్లి గ్రామాలకు చెందిన రైతులు గంటపాటుగా విండో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వెంటనే బోనస్ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకట్ రెడ్డి, నర్సి రెడ్డి, నాగయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేటి నుంచి అంతరాష్ట్ర బండలాగుడు పోటీలు

**పెబ్బేరు జనవరి27 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలోని 29, తేదీలలో జరిగే శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి జాతరఉత్సవాల సందర్భంగా పెబ్బేరు రైతుసంఘం ఆధ్వర్యంలో అంతరాష్ట్ర అఖిలభారత ఒంగోలు జాతి పశు బలప్రదర్శన బండలాగుడు పోటీలను పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్నట్లు రైతుసంఘం సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒంగోలు జాతి ఆవుల అందాల ప్రదర్శన 30వ తారీకు రోజు నిర్వహించబడునని రైతు కమిటీ సభ్యులు తెలిపారు బండలాగుడు పోటీలలో పాల్గొని వారు రైతు కమిటీ సభ్యులను సంప్రదించాలని తెలియజేశారు.

## ప్రజావాణికి 28 ఫిర్యాదులు

**నారాయణపేట టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 28ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బె షాలం, ఆర్డీవో రామచంద్ర, ఏవో జయసుధ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటకు గిట్టుబాటు

## ధర కల్పించాలని రోడ్డెక్కిన వేరుశనగ రైతులు

**కల్వకుర్తి, జనవరి 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ పంట రైతులు పెద్ద ఎత్తున రైతులు పండించిన వేరుశనగ పంట విక్రయించేందుకు తీసుకొచ్చిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. పోలీసులు, మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతులను ఒప్పించి మార్కెట్ కార్యాలయంలో వ్యాపారులతో, రైతులతో మాట్లాడారు.



ధర్నా చేస్తున్న రైతులు

మార్కెట్ కమిటీ వద్దకు వ్యవసాయ కమీషన్ సభ్యులు కేవిఎన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, వైస్ చైర్మన్ పండిత్ రావు, డైరెక్టర్ లు మార్కెట్ కార్యాలయంలో రైతులతో, వ్యాపారులతో రాత్రి వరకు వేరుశనగ మ్యాచర్ మిషన్‌తో రైతుల సమక్షంలో ధరలను నిర్ణయించేందుకు మాట్లాడుతున్నారు. ఇంకా చర్చలు, సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ చర్చల్లో రైతు కమిషన్ సభ్యులు కేవిఎన్ రెడ్డి, రైతులు, వ్యాపారస్తులు, పోలీస్ సిఐలు నాగార్జున, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌కు వ్యతిరేకంగా తహసీల్దార్‌కు వినతి

**వంగూర్ మండలంలో పాల్గొన్న నాగర్‌కర్నూల్ పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్ రెడ్డి ..**

**వంగూరు, జనవరి 27 ప్రభాతవార్త:** పీఆర్‌టీయూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పీఆర్‌టీయూ వంగూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీంకు (యూపీఎస్) వ్యతిరేకిస్తూ సిపిఎస్ ఉద్యోగులందరికీ మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా ఓపిఎస్(ఓల్డ్ పెన్షన్ స్కీమ్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం వంగూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్, యుపిఎస్‌లను రద్దుచేసి ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ ముఖ్యమంత్రి మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలని, సిపిఎస్ రద్దయి ఓపిఎస్ సాధించే వరకు పిఆర్టియు ఉద్యమిస్తూనే ఉంటుందని ఉద్యోగ ,ఉపాధ్యాయులకు నష్టం కలిగించే చట్టాలు సంస్కరణలు తీసుకొస్తే పోరాటం మరింత ఉధృతం చేస్తామని, ఉద్యోగ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు గెజిట్ ప్రకటించి మరింత నష్టాన్ని చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వంగూరు మండల అధ్యక్షులు క్యామ మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కె.ప్రమోద్‌కుమార్, బాబురావు, జిల్లా కార్యదర్శి వేముల సైదులు, మండల కార్యదర్శి ప్రశాంత్‌కుమార్, పీఆర్‌టీయూ ప్రాథమిక సభ్యులు శ్రీధర్, ఫిరోజ్, అన్సారి, యాదగిరి, బాలీశ్వర్, కోటేశ్వరరావు, శివకుమార్, బాలరాజు, దినేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



డీటికి వినతి పత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

## ఎన్.ఎఫ్.హెచ్.సి. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణి

**మక్తల్ టౌన్, జనవరి 27ప్రభాతవార్త :** మక్తల్ పరిసర ప్రభుత్వ పాఠశాలలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుకుల 5వ తరగతి 6,7,8,తరగతుల ప్రవేశ పరీక్ష రాస్తున్న 22 మంది విద్యార్థుల కు నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ (ఎన్.ఎఫ్.హెచ్.సి.) ఫౌండేషన్ వారు గురుకుల అడ్మిషన్, మోడల్ స్కూల్, నవోదయ, ఇంగ్లీష్ వ్యాకరణం, చదువులో గెలుద్దాం రండి, ఇలా వివిధ పుస్తకాలను అంబేద్కర్ నగర్ విఎల్‌సి విద్యార్థులకు పంపిణి చేశారు. వి.ఎల్.సి. నిర్వహణ బృందం రాము, మారుతీ, మాట్లాడుతూ ఎన్.ఎఫ్.హెచ్.సి. ఫౌండేషన్ ఇండియా వ్యవస్థాపకుడు, సైంటిస్ట్ మోహన్, మేము చేస్తున్న కార్యక్రమాలను చూసి విద్యార్థులకు వివిధ రకాల పుస్తకాలను అందివ్వడం జరిగిందని, ఫౌండేషన్ వారు చేస్తున్న అనేక కార్యక్రమాలు, గురుకులాల్లో అడ్మిషన్స్, ఉన్నత అవకాశాలు, నిరుద్యోగులకు ఉద్యోగ మార్గాల, కెరీర్ గైడెన్స్ ద్వారా అవకాశలు కల్పించడం చేస్తున్నదని, అలాగే భవిష్యత్‌లో కూడా మా గ్రామ విద్యార్థులకు ఎన్.ఎఫ్.హెచ్.సి. ఫౌండేషన్ ఉంటుంది అని మోహన్ తెలిపారు. ఇక పై ఎన్.ఎఫ్.హెచ్.సి. ఫౌండేషన్ తో కలిసి పని చేస్తామని ఇలాంటి పేద పిల్లలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆరోగ్య, మార్గాలను అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎల్‌సి నిర్వహణ బృందం,రాము, మారుతీ, రోహిత్,రవి, జ్యోతి, శశికళ, వాలంటీర్లు, విద్యార్థులు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.





విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన దృశ్యం

## పాత సిపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలి

**మక్తల్ టౌన్,జనవరి 27 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంకు బదులుగా ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ యు.పి.ఎస్ వ్యతిరేకిస్తూ పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు భోజన విరామ సమయంలో మక్తల్ మండల తహసిల్దార్ సతీష్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యునైటెడ్ పెన్షన్ స్కీం లో చేరొద్దని, ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఇవ్వాలని వినతి పత్రంను జిల్లా అధ్యక్షులు తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి జి. బాబు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.రమేష్, విధుర్ కుమార్‌లు వినతి పత్రం అందజేశారు. యుపిఎస్ (ఏకీకృత పెన్షన్ స్కీమ్)ను అమలు చేయనున్నారు. అదే విధంగా రాష్ట్రాలను ఈస్కీమ్ ను అమలు చేయమని కోరే అవకాశం ఉంది. సిపి ఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విధంగా ప్రభుత్వానికి తెలియజేయాలని మీ ద్వార మనవి చేస్తున్నాము అని తెలియజేశారు. మండల మహిళా కార్యవర్గ బాధ్యులు శ్వేత, రూప, నందిత గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారుతి, సంఘ సీనియర్ బాధ్యులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట రామ్ కిరణ్, మండల కార్యవర్గ సభ్యులు వివేకానంద గౌడ్, బాలరాజు ఆర్.కే. అశోక్, వరుణ్ కుమార్, కే. అశోక్ తదితరులు అందజేశారు.

## పిడిఎస్‌యు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల

**నారాయణపేట టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :** ఫిబ్రవరి 4,5 తేదీలలో భద్రాచలం పట్టణం బత్తుల నగర్ (శుభం ఫంక్షన్ హాల్) లో జరిగే పిడియస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిడిఎస్‌యు రాష్ట్ర కౌన్సిల్‌కు సంబంధించిన వాల్ పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్. సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదని సత్యాన్ని రాష్ట్రంలో మేధావులు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు గుర్తించిన పరిస్థితి ఉన్నది. ఎందుకంటే రాష్ట్రంలో గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయస్థానమే మందలించే స్థితికి మన విద్యా వ్యవస్థ దిగజారిపోయిన స్థితిని ముఖ్యమంత్రి గుర్తించాలన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో దేశంలో అందరికి సమానమైన,నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పిడిఎస్‌యు రాజీ లేని పోరాటాల నిర్వహిస్తుందని రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవడితో ముందుకు సాగడానికి ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం ఈనెల 4,5 తేదీలలో భద్రాచలంలో జరిగే పిడిఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో భవిష్యత్తు ఉద్యమ రూపకల్పనలు చేసి విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ ,జిల్లా నాయకులు సురేష్, నాయకులు మహిపాల్, గణేష్ , గజేష్,అరుణ్, మహేశ్వరి, శ్రావణి, ఆది, అమృత, అనిత, నందిని, శ్రీనివాస్, నరేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాకే నోటిఫికేషన్‌కు వెళ్లాలి : పీయూ అధ్యాపకులు

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 27, ప్రభాతవార్త: ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించిన తర్వాతే నోటిఫికేషన్ కు వెళ్లాలని ఒప్పంద అధ్యాపక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పాలమూరు యూనివర్సిటీలో యూనివర్సిటీ పీజీ కాలేజీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో సీఎం రిటైర్‌మెంట్ వయస్సు 65కి పెంచుతామని, త్వరలో నోటిఫికేషన్ వెళ్తామన్న వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామన్నారు. ఏళ్లుగా యూనివర్సిటీని నమ్ముకొని రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీల్లో కలిపి 1445 ఒప్పంద అధ్యాపకులపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరమన్నారు. ఇంకా మాట్లాడుతూ క్రమబద్ధీకరణ ఆలస్యం అయినచో బేసిక్+ డిఎ +హెచ్‌ఆర్‌ఏ +3 ఇంక్రిమెంట్ తో ఉద్యోగ భద్రత కల్పిస్తే కేంద్ర ప్రభుత్వ పరిశోధన ప్రాజెక్టులు పొంది యూనివర్సిటీ పరిశోధన రంగంలో అభివృద్ధి చెందుతుందని , కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అందర్నీ క్రమబద్ధీకరించాలని, దాదాపు ఇరవై ఏళ్ల క్రితం ప్రారంభించిన సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్స్ లు గా మార్చి పోస్టు మంజూరు చేయాలని, ఆ కోర్సు ల లో పనిచేసే ఒప్పంద అధ్యాపకులకు యూనివర్సిటీ అంతర్గత నిధుల నుంచి కాకుండా ప్రభుత్వమే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉన్నత అర్హతలు సెట్ నెట్, పీహెచ్డీ పోస్టుడాక్ ఉన్నాయని, పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో పరిశోధ పత్రాలు ప్రచురితమయ్యాయని, పలు జర్నల్స్ కు ఎడిటోరియల్ బోర్డ్ మెంబర్ గా కూడా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు డాక్టర్ రవి కుమార్, డాక్టర్ అర్జున్ కుమార్, డాక్టర్ కరుణాకర్ రెడ్డి, డాక్టర్ విజయ భాస్కర్, డా ఈశ్వర్ కుమార్ అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సురేష్, డా రాంమోహన్ డాక్టర్ జ్ఞానేశ్వర్ డాక్టర్ జిమ్మి కార్టన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డిపై డీఈవోకు నాయకుల ఫిర్యాదు

**నారాయణపేట టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానపరిచిన మద్దూర్ బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ ,ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవ్ డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారికి, నారాయపేట జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విరుద్ధంగా మద్దూరు మండల కేంద్రం (బాలికల జడ్పిహెచ్ఎస్ ) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి గణతంత్ర దినోత్సవ సంబరాలలో గాంధీజీ, సరస్వతి ఫోటోలు పెట్టి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ఎందుకు పెట్టలేదన్నారు. ఆ పాఠశాలల్లో తోటి మహిళా ఉపాధ్యాయురాలను కూడా వేధిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి అన్నారు. స్కూల్ ప్రధానోపాధ్యాయుడి పోస్ట్‌కు న్యాయం చేయకుండా విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ప్రాధాన్యతనిస్తున్నారని ఆరోపించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ ఫోటో పెట్టకుండా అవమానించిన హెడ్మాస్టర్ నరసింహారెడ్డి పై చర్యలు తీసుకోవాలన్నారు. పి డి ఎస్ యు, ఎస్‌ఎఫ్ఐ ,అంబేద్కర్ యువజన సంఘాలుగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు వెంకటేష్, తాయప్ప, సురేష్, మహిపాల్, గణేష్, గోరగళ్ళ కృష్ణ, పిరెంగి వెంకటేష్, కె. కృష్ణ ,సిద్దన్న, తిరుమలన్న,ఎల్లప్ప తదితరులు ఉన్నారు.

## బట్లదిన్నె, గోపాల్ దిన్నె గ్రామాల రైతులకు రైతు భరోసా నిధుల జమ

**గోపాల్ దిన్నెలో 416 మంది, బట్లదిన్నెలో 225 మంది రైతులు**

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద అకౌంట్లో జమకాని డబ్బులు**

**ఇటిక్యాల, జనవరి 27 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకను పురస్కరించుకొని ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 4 పథకాలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లాలోని ఓ గ్రామంలో నాలుగు పథకాలను ప్రారంభించారు. అలాగే పై పథకాలను అమలు చేస్తూ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ మంజూరు కాపీలను అందించేందుకు మండలానికి ఒక గ్రామం ఎంపిక చేయగా ఉమ్మడి ఇటికాల మండలంలో గోపాల్ దిన్నె, బట్లదిన్నె గ్రామాలను ఎంపిక చేసి అర్హులైన వారికి నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి మంజూరు ప్రొసీడింగ్ కాపీలను అధికారులు అందజేశారు. గోపాల్ దిన్నెలో 416 మంది రైతులు ఉండగా వారికి అకౌంట్ల లో నిధులు జమ అవుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. రైతుబరోసా పథకం ద్వారా జమ కావడంతో రైతులకు మెసేజ్ కూడా రావడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారుల అకౌంట్లో రూ. 6 వేలు జమ కాలేదని గ్రామస్తుల ద్వారా సమాచారం.. అయితే ఎంపిక చేసిన గ్రామాలలోనే రైతులకు రైతు భరోసా. భూమిలేని నిరుపేద కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వారి అకౌంట్లలో వేసే నిధులు మాత్రం సోమవారం సాయంత్రం అవుతున్న జమ కాలేదని గ్రామస్తుల సమాచారం. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వచ్చే మార్చి 31 నాటికి పై నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హత పొందిన వారందరికీ గ్రామాల వారీగా తేదీలను ప్రకటించి గ్రామంలో ప్రజల సమక్షంలోనే మంజూరి పత్రాలను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుండగా అంతదాకా పథకాలకు ఎంపికైన లబ్ధిదారులు ఎదురుచూడాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.

## నల్లకుంటలో చిల్డ్రన్ పార్క్

**మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్**

**జడ్చర్ల, జనవరి 27 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలోని నల్లకుంట మినీ ట్యాంక్ బండ్ నూతన సొబగులను అద్దుకోనున్నది. ట్యాంక్ బండ్ ఆవరణలో చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు పార్కు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీ 14వ వార్డు నల్లకుంట పార్కులో అభివృద్ధి పనులపై పుర చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత నర్సింలు, కమిషనర్ లక్ష్మారెడ్డిలు పరిశీలించారు. చిన్నపిల్లలు ఆడు కోవడానికి త్వరలోనే క్రీడా సామాగ్రి ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

## పిపిఎల్ 15 ఎడిషన్ విజేత మన్యం రైడర్స్

**పెబ్బేరు జనవరి 27 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీ లో శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా పిపిఎల్ 15 ఎడిషన్ ఫైనల్లో రిషి రైడర్స్ పై మన్యం రైడర్స్ టీం ఘన విజయం సాధించడం జరిగింది. మొదట బ్యాటింగ్ చేసినటువంటి మన్యం రైడర్స్ 10 ఓవర్లు పూర్తిచేసుకుని 6 వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేయడం జరిగింది. 103 పరుగుల విజయ లక్ష్యంతో తో బర్లో దిగినటువంటి రిసీ రైడర్ టీం ఐదు వికెట్లు కోల్పోయి 85 పరుగులు చేశారు. ఈ పిపిఎల్ 15 ఎడిషన్‌కు మొదటి నగదు బహుమతి తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు 50 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. రెండో నగదు బహుమతి బి.జగన్నాథం నాయుడు 30000 రూపాయలు ఇవ్వడం జరిగింది. మూడవ నగదు బహుమతి బుసిరెడ్డి ,శివప్రసాద్ రెడ్డి 20000 రూపాయలను అందించడం జరిగింది.

## ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న పెబ్బేరు ఎస్సై

**పెబ్బేరు జనవరి 27 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేశామని టీఎస్ 32టి6008, టీఎస్ 32 టి 8552, టిఎస్ 32టి 4478, టిఎస్ 06 ఈ సి 4275, టీఎస్ 32 ఏ 1220, టీఎస్ 31 బి 6551, టీజీ 32 టి 1253 నంబర్ గల ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేశామని, అనుమతి లేకుండా ఇసుక డంపు లను నిల్వఉంచిన రహానచేసిన వాటిపై దాడులు చేసి కేసులు నమోదుచేస్తామని పెబ్బేర్ ఎస్సై సిహెచ్ హరిప్రసాద్ రెడ్డి తెలియజేశారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**పెబ్బేరు జనవరి 27 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల లో వెహికల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాల గురించి వివరిస్తూ కళాశాల లోని విద్యార్థులు, అధ్యాపకులు ఎల్లప్పుడూ రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తూ, హెల్మెట్ ధరించి సౌకర్యవంతమైన ప్రయాణం చేయాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్ర అధ్యాపకులు దశరథ్ నాయక్, గంధం రంగస్వామి, సుధా, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వనపర్తి క్రైమ్ జనవరి 27 ప్రభాతవార్త :** మదనాపురం మండలం దంతనూరు గ్రామానికి చెందిన నాగరాజు ఇటీవలే చనిపోవడంతో సోమవారం వారి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు కలిసి పరామర్శించి తమ వంతు సహాయంగా 31,500 రూపాయలు. ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా తమ స్నేహితుని కుటుంబానికి ఏమైనా సహాయం అవసరం ఉంటే మేము అండగా ఉంటామని ఎలాంటి అవసరం నిర్భయం లేకుండా అడగాలని స్నేహితుని కుటుంబానికి భరోసా ఇచ్చారు. తోటి స్నేహి తునికి ఆర్థిక సహాయం అందించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## కల్వకుర్తి మున్సిపాలిటి

## ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్

**కల్వకుర్తి, జనవరి 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటి పాలక వర్గం పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటిలకు ప్రత్యేక అధికారులను నియమించింది. కల్వకుర్తి మున్సిపాలిటికి ప్రత్యేక అధికారిగా నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పిదేవి సహాయాన్ని నియమించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్ నాగర్‌కర్నూల్ జిల్లా అదనపుకలెక్టర్ పిదేవి సహాయాన్ని మర్యాదా పూర్వకంగా కలిసి అయనకు పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## బకాయి ఉన్న ఆస్తి పన్నులను వసూల్ చేయాలి

**మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్**

**కల్వకుర్తి, జనవరి 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలో బకాయిలు ఉన్న ఆస్తి పన్నును పూర్తిగా వసూలు చేయాలని కమిషనర్ మహ్మద్ షేక్ సూచించారు. మున్సిపాలిటి కార్యాలయంలో సోమవారం సాయంత్రం బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లకు సమావేశం ఏర్పాటు చేసి తగు సలహాలు, సూచనలు చేశారు. అదే విధంగా పట్టణ ప్రజలు బకాయిలు ఉన్న ఆస్తి పన్నులను వెంటనే చెల్లించాలని పత్రిక ముఖంగా మున్సిపల్ కమిషనర్ ప్రజలను కోరారు. ఆస్తి పన్ను, నీటి కులాయి పన్ను, ఇతర పన్నులను వెంటనే చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరని ప్రజలను విన్నవించారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు

## నక్కరకంటి శ్రీనివాసులుకు సన్మానం

**వెల్దండ, జనవరి 27 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు నక్కరకంటి శ్రీనివాసులు మండల కేంద్రంలోని వెల్దండ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా శ్రీనివాసులును సోమవారం పలువురు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ప్రభాకర్ శేఖర్, నాగేష్, పోలే రాజు, రామస్వామి, పుల్లయ్య, సామేల్, అంజయ్య, రమేష్, అశోక్, కిస్టాల్, రవితో పాటు తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్‌కు బిజెపి నాయకుల సన్మానం

**నారాయణపేట టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ దయాకర్ రెడ్డిని సోమవారం మండల బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో బిజెపి దామరగిద్ద మండల అధ్యక్షులు సంజీవ్ గౌడ్, సీనియర్ నాయకులు గోపాల్ రావు, సాయిలు, మైనార్టీ మోర్చా అధ్యక్షులు అబ్దుల్ నబీ, బీజేవైఎం మండల అధ్యక్షులు నారాయణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అంజయ్య గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు వీరప్ప మరియు వెంక ట్రాములు గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి:ఎస్పీ

**నారాయణపేట టౌన్, జనవరి 27 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్సై లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలుపరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోను కారాదు, చట్టాన్ని ఉల్లంఘించరాదని, అలాగే పోలీస్ స్టేషన్లకు, ప్రధాన కార్యాలయాలకు వెళ్లేవారు మధ్యవర్తులను తీసుకువెళ్లరాదని, బాధితులు మాత్రమే ధైర్యంగా వెళ్లి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.